Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

Postal regd: GTR/115/2025-27

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

అమరావతి సంపుటి (Vol) : 11 సంచిక (Issue) : 52 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

గురువారం, 30 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

## ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం. లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేసిన జస్టిస్ లీసా గిల్.

## ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష. హాజరైన ఎమ్మెల్యేలు శ్రవణ్ కుమార్, భాష్యం ప్రవీణ్, సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్లు భార్గవ తేజ, కార్తీక్, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్మార్వోలు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్‌లో భూములిస్తున్న రైతులకు మే 1 నుంచి కౌలు నిధులు జమ చేయాలని సమావేశంలో నిర్ణయం. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్, రైల్వే స్టేషన్ కోసం 7 గ్రామాల్లో కొనసాగుతున్న ల్యాండ్ పూలింగ్. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి నారాయణ. ఎంజాయ్‌మెంట్ సర్వే త్వరితగతిన చేయాలని అధికారులకు సూచించిన మంత్రి. లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ నిర్వహణ ఏజెన్సీలతో మంత్రి నారాయణ సమీక్ష. లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఆదేశించిన మంత్రి. ఫ్రెష్ వేస్ ప్లాంట్‌ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి వ్యర్థాల నిర్వహణ ప్రారంభించాలని సూచించిన మంత్రి. ప్లాంట్‌ల ఏర్పాటుకు స్థలం ఇబ్బందిగా ఉన్న చోట కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మంత్రి.

## గవర్నర్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** లోక్ భవన్‌కు వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు. స్వల్ప అస్వస్థత కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై యోగక్షేమాలు తెలుసుకున్న సీఎం. గవర్నర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం చంద్రబాబు.

## లోధి ఎస్టేట్‌లో కేజ్రీవాల్ శీష్ మహల్ 2... బీజేపీ ఆరోపణలను తిప్పికొట్టిన ఆప్



**న్యూఢిల్లీ:** లోధి ఎస్టేట్ ప్రభుత్వ బంగ్లాలోకి ఇటీవల మారిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై మరోసారి బీజేపీ విమర్శలు గుప్పించింది. కేజ్రీవాల్ తన అధికారిక నివాసాన్ని ప్రైవేటు మనీతో లగ్జరీ ఇల్లుగా మార్చుకున్నారని, రెండో శీష్ మహల్ (అద్దాలమేడ) నిర్మించుకున్నారని బీజేపీ ఆరోపణలు చేసింది. అయితే ఆరోపణలను ఆమ్ ఆద్మీ పార్టీ తోసిపుచ్చింది. నిరాడంబర జీవితాన్ని గడుపుతానని చెప్పిన కేజ్రీవాల్ శీష్ మహల్-2ను నిర్మించుకున్నారని, విలాసవం తమైన జీవితానికి ఆయన అలవాటు పడ్డారని ఢిల్లీ ప్రజాపనుల శాఖ మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ శనివారంనాడిక్కడ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ ధురంధర్ ఓటర్లు శీష్ మహల్ నుంచి కేజ్రీవాల్‌ను పంపించేయడంతో కేజ్రీవాల్ పంజాబ్‌కు షిఫ్ట్ అయ్యారని, అక్కడ ఒక భవనాన్ని ఆక్రమించుకున్నారని, ఇప్పుడు లోథి ఎస్టేట్‌లో శీష్ మహల్-2న నిర్మించుకున్నారని చెప్పారు. జాతీయ పార్టీగా ఆప్ చీఫ్‌కు కేంద్రం టైప్-7 బంగ్లా కేటాయించిందని, అయితే అందులో అత్యంత విలాసవంతమైన సౌకర్యాల కోసం ప్రైవేటు మనీ ఖర్చు చేశారని అన్నారు. ఎంత డబ్బు ఖర్చు చేశారు? ఆ సొమ్ము ఎక్కడిది అని ప్రశ్నించారు. లోధి ఎస్టేట్ ఫోటోలను మీడియా ముందు ఆయన ప్రదర్శించారు.

**నిజం కాదు.. ఫేక్**

శీష్ మహల్ 2 పేరుతో వర్మ విడుదల చేసిన ఫోటోలు నిజం కాదని, ఫేక్ అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి అతిషి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'వర్మ విడుదల చేసిన ఫోటోలు నకిలీవి. అవి కేజ్రీవాల్ ఇంటికి సంబంధించినవి కావు. రేఖాగుప్తా (ముఖ్యమంత్రి), లెఫ్టినెంట్ గవర్నర్ సాహిబ్ కూడా తమ ఇళ్లు తెరిచి చూపించాలి. కేజ్రీవాల్ కూడా తన ఇల్లు చూపిస్తారు. అప్పుడు ఎవరి ఇల్లు విలాసవంతంగా ఉందో ప్రజలే నిర్ణయి స్తారు' అని అతిషి అన్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై వర్మ గెలిచారు.

## ప్రతిష్టాత్మక మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు









**ముంబై :** ప్రతిష్టాత్మక మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు. అవార్డుల కార్యక్రమంలో ముఖాముఖి మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశంలో ఆర్థిక సంస్కరణల తర్వాత నేను ఉమ్మడి ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని కావటం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో సంస్కరణలకు ముందు తర్వాత భారత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020ను అమలు చేశాం. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవే. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు 2047 వికసిత్ భారత్ రూపకల్పన చేశారు. అందులో ఏపీ అగ్రస్థానంలో ఉండాలన్నదే నా ఆకాంక్ష. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. ఇప్పుడు క్వాంటం, ఏఐలాంటి ఆధునిక టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చేశాయి. ఇప్పుడు ఆ టెక్నాలజీలను అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాల్సి ఉంది. గతంలో విద్యుత్ సంస్కరణల్ని కూడా ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసి మిగులు విద్యుత్ సాధించాం. రాష్ట్రంలో వినియోగదారులకు మేలు కలిగేలా నియంత్రణా కమిషన్‌ను కూడా తీసుకు వచ్చాం. సౌర, పునరుద్పాదక విద్యుత్‌కు కూడా పెద్దఎత్తున భారత్‌లో ప్రోత్సాహం కల్పించాం. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ అమ్మోనియాలాంటి రంగాల్లో విద్యుత్ ఉత్పత్తి కావాలి. అప్పుడే ఇంధన రంగంలో భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. డీజిల్, పెట్రోలు, గ్యాస్‌లాంటి ఇంధనాలతో పాటు విద్యుత్ ఉత్పత్తి అనేది కీలకం. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తేనే మనకు ప్రయోజనాలు ఉంటాయి. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన చేయాలని ప్రధాని లక్ష్యం విధిస్తే అందులో ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా ముందడుగు వేశాం. ప్రోజ్యూమర్ అనే విధానంలో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పాదన చేసి త్వరలోనే ఎగుమతులు సాధించగలుగుతాం. గతంలో సౌర విద్యుత్ ప్యానళ్ల కోసం చైనాపై ఆధారపడే వాళ్లం. ఇప్పుడు వాటిని దేశీయంగానే ఉత్పత్తి చేయగలుగుతున్నాం. గ్రీన్ అమ్మోనియాలాంటి వాటి ద్వారా ఈ ఇంధన లక్ష్యాలను చేరుకోగలుగుతాం. డేటా సెంటర్లకు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ కావాలి. గూగుల్ సంస్థ విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. 28న మేం విశాఖలో గూగుల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం చేయటం ద్వారా దేశానికి టెక్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేయగలిగాం. ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా నాకు మరో నగర నిర్మాణం చేసే అవకాశం దక్కింది. ఫ్యూచర్ సిటీగా గ్రీన్, బ్లూ సిటీ, నెట్ జీరో కాన్సెప్టుతో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. సంస్కరణలు సంపదను సృష్టిస్తాయి. రెవెన్యూ వస్తేనే సంక్షేమం చేయగలం. అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా కీలకమైన అంశం. మన సమాజం కేవలం మిలియనీర్లు, బిలియనీర్ల కోసం మాత్రమే కాదు. సాధారణ ప్రజలది కూడా. అందుకే పీ4 పేరిట వారిని ఆదుకునేందుకు ఓ ప్రత్యేక కార్యక్రమానికి కూడా రూపకల్పన చేశాం. సమాజంలో ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి. ఆ కోణంలోనే మా చర్యలు ఉంటాయి. ఎంబీకే 10-20 అనే ఫార్ములాతో సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని సంపద ఆర్జించిన వారు ఆదుకోవటమే ఈ కార్యక్రమం. భారత్‌కు అత్యుత్తమ పెర్ఫార్మర్-రిఫార్మర్‌గా ప్రధాని మోదీ ఉన్నారు.

## ఏపీలో పెట్రోల్ బంకుల మూసివేతపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్‌తో అధికారుల చర్చలు





**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలో ఇంధన కొరత లేకుండా చూడాలంటూ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పది శాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

# ఇక నుంచి హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తా

**- ప్రజల ఆరోగ్యమే ముఖ్యం - హోటళ్ల పరిసరాలు, వంట గది అత్యంత పరిశుభ్రంగా ఉండాలి - మాంసాన్ని నిల్వ చేసినా, గడువు తీరిన పదార్థాలను వినియోగించినా హోటళ్ళను సీజ్ చేస్తాం - ఒకసారి వినియోగించిన నూనెను మళ్ళీ వాడరాదు - నిబంధనలు పాటించకుంటే హోటళ్ల నిర్వాహకులపై కఠిన చర్యలు - ఎలాంటి సిఫారసులను ఒప్పుకునేది లేదు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరిక - నగరంలోని హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ అజితా వేజెండ్ల**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు "నగరంలోని హోటళ్ళను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం... ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని జిల్లా కలెక్టర్ హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ రియాజ్, బసోటో హోటళ్లను తనిఖీ చేసి ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రియాజ్ హోటల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బిర్యానీని స్వయంగా పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న చికెన్‌ను ప్లాస్టిక్ కవర్లలో ఉంచకూడదని, పెరుగు ప్యాకెట్ ఎక్స్పైరీ డేట్ గడువు ఒక్కరోజుతో ముగుస్తుంటే ఇంకా ఎందుకు వాడకుండా ఉంచారని నిర్వాహకులను ప్రశ్నించారు. పెరుగును ఉదయాన్నే తీసుకొచ్చామని సాయంత్రం వంటకానికి వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్ళ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన తాజా ఆహార పదార్థాలను అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా నిల్వ ఉంచకూడదని సూచించారు. ప్రధానంగా హోటల్లో పరికరాలు, వంటగది, భోజనశాల అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని ఆదేశించారు. మాంసాన్ని నిల్వ ఉంచినా, వినియోగదారుల నుంచి హోటళ్ళపై ఏ ఒక్క ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటల్ రియాజ్, బసట హోటళ్లకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంప్రూవ్మెంట్ నోటీసులను జారీ చేశారు. రెండు వారాల్లోగా హోటల్‌లను పరిశుభ్రంగా, పరిసరాలను, వంటగదిని అత్యంత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు, తూనికల కొలతల అధికారి ఐజాక్,ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్రబాబు నాయుడు


**- మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానున్న కోవూరు.. పట్టణ స్థాయి వసతుల కల్పనే లక్ష్యం - కిసాన్ సెజ్‌కు పూర్వవైభవం.. టాటా వంటి దిగ్గజ కంపెనీల రాకతో యువతకు భారీగా ఉపాధి - ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు వస్తున్నాయి, ఉద్యోగాల కోసం యువత వలసలు వెళ్లక్కర్లేదు - నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణకై విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నాం - ఎండ తీవ్రత నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం - కోవూరు పర్యటనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ.. కేవలం 22 నెలల పాలనలోనే అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నామన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు పంచాయతీలోని 17వ మరియు 18వ వార్డుల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని, ఆ పరిస్థితులను చక్కదిద్దుతూ ప్రతి గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు, డ్రైన్లు మరియు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఒక్క కోవూరు పంచాయతీలోనే 2 కోట్ల33 లక్షలతో 56 అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని క్లీన్ కోవూరు కార్యక్రమంలో భాగంగా బాపన కాలువ సిల్ట్ క్లియరెన్స్ చేపట్టామని వివరించారు. పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణంతో దశాబ్దాల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని త్వరలోనే మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కానున్న కోవూరులో పట్టణ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భాంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లుగా నిలిచిపోయిన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూటమి ప్రభుత్వం కదలిక తెచ్చిందని టాటా వంటి దిగ్గజ కంపెనీలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గార్ల కృషితో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్‌లాంటి భారీ పరిశ్రమ రానుందని తద్వారా యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె ప్రకటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో గుమ్మళ్ళ దిబ్బ మరియు పాటూరు చేనేత కార్మికుల కోసం మినీ క్లస్టర్ సాధించామని దీనివల్ల 200 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పేదల ఆకలి తీర్చే కోసం అన్నా క్యాంటీన్ అలాగే సిఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గంలో 61 మందికి రూ. 73 లక్షల ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, లోకేష్ ఆధునికత, పవన్ కళ్యాణ్ కార్యదక్షతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కొనియాడారు. సూపర్ సిక్స్ హామీలైన దీపం-2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజాహిత పాలన అందిస్తున్నామని, సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నాయకులతో పాటు అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రామకృష్ణ మిషన్ శ్రీ మద్రామాయణోత్సవాలు ప్రారంభం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ పద్య సారస్వత పరిషత్ 3వ మైలులో ఉన్న రామకృష్ణ మిషన్ నందు మద్రామాయణోత్సవాలు ప్రారంభమైనాయి. మిషన్ కార్యదర్శి స్వామి హృదానంద జీ మహరాజ్ వారు ఈ సమావేశాలను ప్రారంభించారు. రామాయణ ప్రాశస్త్యాన్ని సోదాహరణంగా వర్ణించారు. పరిషత్ అధ్యక్షులు పోలవరపు లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించగా కార్యదర్శి డాక్టరు చీమకుర్తి వేంకటేశ్వరరావు సభాసంచాలకులుగా వ్యవహరించారు. ఐనవోలు శ్రీనివాస చక్రపాణి (జువాలజీ లెక్చరర్ విడవలూరు) రామాయణంలోని బాలకాండపై ఉపన్యసించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు రీజియన్ అధ్యక్షులు నలుబోలు బలరామయ్య నాయుడు సభాపోషకులుగా వ్యవహరించి రామాయణ విశిష్టతను వివరించారు. రామకృష్ణ మిషన్ ప్రవాచకులు కులు డాక్టర్ మోహనరాజు మాట్లాడుతూ రామాయణ సభలను ప్రశంసించారు. ముఖ్య అతిథులుగా తమ సందేశాన్ని యిచ్చారు శ్రీ చక్రపాణి గారు రామాయణ అవతరణాన్ని గూర్చి, శ్రీరాముని గుణగణాలను గూర్చి చక్కగా వివరించారు. రామాయణంలోని పాత్రల స్వభావాలను సోదాహరణంగా పేర్కొని రసజ్ఞులనలరించారు.స్వామీజీని ముఖ్య అతిథులను ఉపన్యాసకులను పరిషత్ వారు మిషన్ వారు ఘనంగా సన్మానించారు. ప్రసాద వితరణతో నాటి సభ విజయవంతమైంది సుబ్బారావు, లక్ష్మీనారాయణ, నాగరాజారావు, సి.జయప్రసాదు, కోట శ్రీరామమూర్తి, ఆదిలక్ష్మి తదితర భక్తులు హాజరయ్యారు.

# విపిఆర్ ట్రస్ట్‌తోనే కంటి చూపు సాధ్యం

**- రామతీర్థంలో విపిఆర్ నేత్ర ఉచిత వైద్యం : బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాజకీయాల్లో లబ్ది కోసం వచ్చే నేతలు సంఖ్య అధికంగా ఉంటుంది. కానీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో ప్రజలకు సేవలో భాగంగా విపిఆర్ ట్రస్ట్, నేత్ర ఉచిత వైద్య శిబిరంలు గ్రామాలకే వెళ్లి వేలాది మందికి కంటిచూపు ప్రసాదిస్తున్నందుకు బాధితులు సంతోషం అధిక సంఖ్యలో వ్యక్తం చేస్తున్నట్లు బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు అన్నారు. జిల్లాలో రెండో విడతలో భాగంగా విడవలూరు మండలం లోని రామతీర్థం పంచాయతీలో విపిఆర్ నేత్ర శిబిరంలో కంటి చికిత్సలు వందలాది మందికి జరగడం విపిఆర్ దంపతుల ఇచ్చిన వరమేనని వనమాల కొనియాడారు. ఈ రోజుల్లో అధిక శాతం మంది స్వార్థ ప్రయోజనాలకు పని చేసేవాళ్ళు ఉన్నారని ఇటువంటి సందర్భాలలో పుణ్య దంపతులు అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషి అపారమైందని అన్నారు. ప్రతి నిత్యం ప్రజలు కొరకు పని చేసే మనసు తత్వం కలిగిన విపిఆర్ దంపతులకు రుణ పడి ఉంటామని అన్నారు. ప్రజా ప్రతినిధిలాగా చేసే పని కన్నా సొంత నిధులతో ప్రజాభివృద్ధికి చేపట్టే పనులే ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రజా క్షేత్రములో పరుగులు తీసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న వేమిరెడ్డి పుణ్యదంపతులకే సాధ్యం అయిందని అన్నారు. రామతీర్థంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు కటారి సుబ్రహ్మణ్యం, చలగా వెంకయ్య, నాటారు విజయకుమార్, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, కాపులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సంపూర్ణ సహకారం

## - హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపు పరిశీలిస్తా - పెండింగ్ సమస్యలు సత్వరం పరిష్కరిస్తా - ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలతో జిల్లా కలెక్టర్ అభిసిక్త్ కిషోర్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు తమ వంతు సంపూర్ణ సహకారం అందిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిసిక్త్ కిషోర్ అన్నారు. గురువారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లకు చెందిన పలువురు జర్నలిస్టు నేతలు జిల్లా కలెక్టర్ ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఎన్ఏజే ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ కు విపులంగా వివరించారు. జిల్లాలో జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం సిఎస్ఆర్ నిధు లతో జిల్లా అధికార యంత్రాంగం ద్వారా చెల్లించాలని కోరారు. గతంలో కూడా పలువురు కలెక్టర్లు ఈ విధంగానే చెల్లించారని వీరు తెలియజేశారు. ఇందులో వెటరన్ జర్నలిస్టులను కూడా పరిగణలోకి తీసుకోవాలని వీరు కోరారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు గంట్ల శ్రీను బాబు నారాయణలు తెలిపారు. అలాగే పెండింగ్ అక్రిడేషన్లు ఇతర అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని తాము కోరడం జరిగిందన్నారు. జర్నలిస్టుల అన్ని పెండింగ్ సమస్యలను తెలుసుకుని దశలవారీగా పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది అని వీరు చెప్పారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు జర్నలిస్టు నేతలు కలెక్టర్‌కు సింహాద్రి నాథుడి జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు.

అలాగే ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర డైరీని జిల్లా అధ్యక్షులు నారాయణ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు కార్యదర్శి కింతాడ మదన్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షులు జగన్మోహన్, బొబ్బర ప్రసాద్, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎన్.రామ క్రిష్ణ, పి.నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెన ఆధ్యాత్మిక శోభ

## - రెండేళ్లలో 5 వేల ఆలయాల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం - టీటీడీ - శ్రీవాణి ట్రస్టు ద్వారా నూతన ఆలయాలకు ఇచ్చే నిధులు భారీగా పెంపు - మంత్రి ఆనం నాయకత్వంలో దేవాదాయ శాఖకు కొత్త రూపు





**తోటపల్లి గూడూరు, (రాజధాని వార్తలు):** టీపీ గూడూరు మండలం తోట పల్లిలో శ్రీ కోదండరామస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్స వంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చలమయ్య, కృష్ణయ్యల తాత వందేళ్ల క్రితమే ఆలయ నిర్మాణం చేశారు. ఆ కుటుంబ సభ్యులే ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు గ్రామస్తులు రూ.33 లక్షలు సమకూర్చుకోగా, సీజేఎఫ్ కింద రూ.66 లక్షలు మంజూరు చేయించామని చెప్పారు. రూ.1 కోటితో అద్భుతమైన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకం కూటమి ప్రభుత్వం వచ్చాక దేవస్థానాల నిర్మాణాల విషయంలో రాజీ లేకుండా నిధులు మం జూరు చేస్తున్నామని అన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా నూతన ఆలయాల నిర్మాణానికి ఇచ్చే నిధులను భారీగా పెంచారు 5 నుంచి 7 సెంట్ల స్థలం ఉంటే రూ.20 లక్షలు, 9 నుంచి 12 సెంట్ల వరకు రూ.30 లక్షలు, 15 సెంట్ల పైన ఉంటే రూ.40 లక్షలు మంజూరు చేయనున్నారు. రెండేళ్లలో 5 వేల ఆలయాల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. కామన్ గుడ్ ఫడ్ కింద కూడా భారీగా నిధులు ఇస్తోంది. భక్తులు రూపాయి ఇస్తే, దేవాదాయ శాఖ రెండు రూపాయలు కలిపి నిధులు ఇస్తోందన్నారు.

ప్రతి దేవాలయంలో దూపదీప నైవేద్యాలు, కైంకర్యాలకు నెలకు రూ.10 వేలు అందిస్తున్నామని అన్నారు. ఆనం రామనారాయణ రెడ్డి సారధ్యంలో దేవాదాయ శాఖలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని సోమిరెడ్డి కొనియాడారు. శ్రీ కోదండరాముడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నా, ప్రత్యేకంగా గిరిజనులపై ఎక్కువగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికా రులు, స్థానిక టీడీపీ కూటమి నేతలు, స్థానిక భక్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


# దళిత ద్రోహి అనంత బాబును వెంటనే అరెస్ట్ చేయాలి

## - హంతకులకు జగన్ రెడ్డి 'అనంత' ప్రేమ.. దళితులపై దాడులు ఆపాలి...అమలాపురంలో ఎస్సీ సెల్ నిరసన



**అమలాపురం, (రాజధాని వార్తలు):** దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మ ణ్యంను అత్యంత కిరాతకంగా చంపిన ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అమలాపురం నియో జకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈత కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. అమలాపురం పార్క్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళితులపై అరాచ కాలు, దాడులు పెరిగిపోయాయని దళితుల రక్తం పీల్చి వారి భూములను దోచుకున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితులు గుర్తుకు వచ్చే జగన్ రెడ్డికి వారి ప్రాణాల కంటే హంతకుడైన అనంతబాబే ముఖ్యమై పోయారని విమర్శించారు. 2022 మే 19 రాత్రి తన వద్ద డ్రైవ ర్‌గా పనిచేసిన సుబ్రహ్మణ్యంను అనంతబాబు కారులో తీసుకెళ్లి తీవ్రంగా కొట్టి చంపడమే కాకుండా ఆ మృతదేహాన్ని వారి ఇంటి వద్దే 'డోర్ డెలివరీ' చేసి దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అప్పటి పోలీసులు నిందితుడితో కుమ్మక్కై సాక్ష్యాలను తారుమారు చేశారని సిట్ విచారణలో సుబ్రహ్మణ్యం శరీరంపై 31 గాయాలు ఉన్నట్లు తేలిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కేసులో అసలు నిజాలు బయటపడుతున్నాయని అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ ప్రమేయం ఈ హత్యలో ఉందని సాక్ష్యాలతో సహా రుజువైందని తెలిపారు. సాక్షులకు డబ్బు ఆశ చూపించి బెదిరిం పులకు పాల్పడు తున్న అనంతబాబుపై సుప్రీంకోర్టు సైతం ఆగ్రహం వ్యక్తం చేసిందని నాగేశ్వరరావు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళితుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఇటువంటి నేరస్తులను కఠినంగా శిక్షించాలని అనంతబాబును తక్షణమే అరెస్టు చేయాలని అమలాపురం ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. దళిత ద్రోహి అనం తబాబుకు బేడీలు వేయాలని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయి, కుంచె వెంకన్న బాబు, నామాడి తారక్, దేవరపల్లి శాంతకుమార్, అయితాబత్తుల శ్రీనివాసరావు, కుంచె రమేష్, పోతుల బుజ్జి, నామాడి శ్రీను, కాట్రు శ్రీను, కాశి వెంకట్రావు, నూరుకుర్తి ప్రదీప్ కుమార్, గోసంగి ఆనందరావు, విప్పర్తి రమణ, నక్కా తులసి అంబేద్కర్, నాగబత్తుల బాలసుబ్బారావు, మందా రాఘవ, పులపర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు : కీలక నియామకాలు




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగంలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. పాలనను మరింత వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా ఏర్ప డుతున్న విభాగాలకు అనుభవజ్ఞులైన అధికారులను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో అత్యంత ప్రాధాన్యం కలిగిన హోం శాఖ, కొత్తగా అభివృద్ధి చెందుతున్న 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ నియామకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ బదిలీలు పోలీస్ యంత్రాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపను న్నాయి. ముఖ్యంగా హోం శాఖ, విజిలెన్స్ విభాగాల్లో సీనియర్ల నియామకం ద్వారా పాలనలో మరింత పారదర్శకత వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**కీలక అధికారులకు కొత్త బాధ్యతలు..**

శిఖా గోయల్‌కు హోం శాఖ ప్రధాన కార్యదర్శి, దేవేంద్ర సింగ్ చౌహాన్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, డా. తరుణ్ జోషి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్, బి.సుమతి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, అవినాశ్ మొహంతి డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ, షానవాజ్ ఖాసిం మల్టీజోన్-2 ఐజీపీ, కార్తికేయ ఐజీపీ ఎస్ఐబీ ఇంటెలిజెన్స్ (అదనపు బాధ్యతలు)

**హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా శిఖా గోయల్..**

ప్రధాన మార్పుల్లో భాగంగా శిఖా గోయల్‌ను హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఇది అత్యంత కీలక పరిపాలనా బాధ్యతగా పరిగణించింది.

**విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్**

దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా నియమించింది. అవినీతి నిరోధక చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభా గాల పర్యవేక్షణ ఆయన బాధ్యతల్లోకి వస్తాయి.

**మల్టీజోన్, ఇంటెలిజెన్స్ విభాగాలు..**

షానవాజ్ ఖాసింను మల్టీజోన్-2 ఐజీపీగా బదిలీ చేశారు. అదే విధంగా కార్తికేయకు ఎస్ఐబీ (ఇంటెలిజెన్స్) అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇది రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలక మార్పుగా భావిస్తోంది.

**డ్రగ్స్ కంట్రోల్ విభాగం**

అవినాశ్ మొహంతిని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీగా నియమించింది. మాదకద్రవ్యాల నియంత్రణ, డ్రగ్స్ రాకెట్‌లపై చర్యలు ఆయన ప్రధాన బాధ్యతగా ఉంటాయి.

**పోలీస్ కమిషనర్ నియామకాలు**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా తరుణ్ జోషిను నియమించింది. అదే విధంగా బి.సుమతిను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా నియమించింది.

**ఫ్యూచర్ సిటీ కమిషనర్ మార్పు**

రిటైర్‌మెంట్ నేపథ్యంలో సుధీర్ బాబు స్థానంలో తరుణ్ జోషికి ఫ్యూచర్ సిటీ సీపీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ బదిలీలు తెలంగాణ పోలీసు వ్యవస్థలో పెద్ద స్థాయి పునర్వ్యవస్థీకరణగా కనిపిస్తున్నాయి. కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనను మరింత సమర్థవంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో జరిగిన ఈ సీనియర్ ఐపీఎస్ బదిలీలు పోలీసు శాఖలో కొత్త సమీకరణాలను తీసుకువచ్చాయి. కీలక విభాగాల్లో కొత్త నేతృత్వం రావడంతో రాబోయే రోజుల్లో పాలన, భద్రతా వ్యవస్థలో మరింత వేగం వచ్చే అవకాశం ఉంది.

# ఓడలరేవు బీవీసీలో ఐఈఈఈ ఎలక్ట్రాన్ డివైజెస్ సొసైటీ ప్రారంభం

**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఓడల రేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ ఎలక్ట్రాన్ డివైజెస్ సొసైటీ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఎలక్ట్రాన్ డివైజెస్ సొసైటీ ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఈ చాప్టర్‌ను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వి.మధు ముఖ్య అతిథిగా పాల్గొని ఇటువంటి అంతర్జాతీయ సంస్థలలో సభ్యత్వం కలిగి ఉండడం ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను మధు సవివరంగా వివరించారు.ఎలక్ట్రాన్ డివైజెస్ సొసైటీ ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు.

**నైపుణ్యాభివృద్ధి :**

సర్క్యూట్ డిజైనింగ్ మరియు డెవలప్‌మెంట్ సామర్థ్యాన్ని పెంచుకోవడం.

సాంకేతిక పరిజ్ఞానం: మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రానిక్ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించడం.

గ్లోబల్ నెట్‌వర్కింగ్: కూడా అంతర్జాతీయ కంపెనీలతో సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించు




కోవడం వంటి అంశాల గురించి ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సాంకేతిక రంగంలో రాణించాలని ఆయన కోరారు. కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎన్.ఎస్.ఆర్. రత్నా కరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. ప్రవీణ్‌లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎ యేసు ప్రసాద్, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, డాక్టర్ టి.శరన్ కుమార్ ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ఆయన చూపిన బాటలో నడవాలని అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తం మం డలం ఎస్.యానాం జల్లివారిపేటలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాబాసాహెబ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో అణగా రిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పిం చిన హక్కులు నేడు ప్రతి సామాన్యుడికి రక్షణ కవచంలా నిలుస్తున్నాయని విద్య ద్వారానే మార్పు సాధ్యమని ఆయన నమ్మేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బాబా సాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. జల్లివారిపేట అభివృద్ధికి స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## లింగ వివక్ష కాదు, చారిత్రక అవశేషం!

తెలుగు వ్యాకరణంలో 'లింగ వివక్ష' నేటి ఆధునిక ప్రజాస్వామ్య విలువలకు పూర్తి భిన్నమైనదనీ, భాషకు అపకీర్తి మిగిల్చేదిగా ఉన్న ఈ వివక్షను ఇప్పటికైనా రూపుమాపాల్సిన బాధ్యత మనపై ఉందనీ టి. కొండ బాబు తన వ్యాసం 'భాషలో అసమానతను ఎలా సరిచేద్దాం'లో ప్రస్తావించారు (వివిధ: ఏప్రిల్ 13, 2026). తెలుగులో ఆడవారినీ, మనుష్యేతర జీవజాలాన్నీ వస్తుజాలాన్నీ, 'అది', 'ఇది', 'ఉంది', 'వచ్చింది' అని ఎందుకు సంబోధిస్తారు? అది ఆడవాళ్లనూ జంతువులనూ ఒకటే చేసి కించపరిచినట్లు కాదా? అన్నది ఆయన ప్రశ్న. దీనికి సమాధానాన్ని తెలుగూ తదితర ద్రావిడ భాషల చారిత్రక పరిణామాల ఆధారంగా రాబట్టడానికి ప్రయత్నించాలి. తెలుగులో ఉన్న సర్వనామ వ్యవస్థ మూలద్రావిడ బాష నుంచి వారసత్వంగా సంక్రమించినదే. ప్రాచీన తెలుగులో కూడా ఏకవచనంలో మనుష్య స్త్రీలనూ మానవేతరులనూ సూచించేందుకు అది/ ఇది, మగవారిని సూచించేందుకు వాడు/ వీడు అని వాడటం సాధారణం. వీటినే ప్రాచీన తెలుగులో వాన్డు/ వీన్డు అని వాడేవారు. స్త్రీ పురుషులలో ఎవరికైనా వాడేందుకు 'తను/తాను' ఉండనే ఉంది. ఐతే బహువచనంలో, అంటే ఒకరికంటే ఎక్కువమందిని సూచించేందుకు స్త్రీ పురుషులందరికీ ప్రాచీన తెలుగులో 'వారు/వీరు', ఆధునిక తెలుగులో 'వారు/వాళ్ళు, వీరు/వీళ్ళు' వాడటం పరిపాటి. ఇక మానవేతర నామాలకు 'అవి/ఇవి' వాడటం సాధారణం. అంటే ప్రాచీన తెలుగులోనూ ఆధునిక తెలుగులోనూ సర్వనామాల వాడుకలో, వాటి అన్వయంలో ఎలాంటి మార్పూ లేదన్నమాట. ఇది ఎవరో ఏదో కుట్రజేసి వేల ఏళ్ల నాడే భూ స్వామ్య-పురుషాధిక్యతల వల్ల తెలుగు భాషలో జొప్పించారనడానికి ఎలాంటి ఆధారమూ లేదు. ఇది స్త్రీల పట్ల వివక్షా కాదు, మూల ద్రావిడంలో లేనిదీ కాదు. మానవ భాషలలో గణితశాస్త్రంలో ఉండేటటువంటి వ్యవస్థ ఉన్నట్లు పైకి కనబడుతున్నా గణిత, భౌతికశాస్త్రాల సూత్రాలవలే అపవాదరహితంగా ఉండవు. ఉదాహరణకు: తిన్నాడు-తినడు, కొట్టాడు-కొట్టడు అయితే, వచ్చాడు-వచ్చడు అవదు, రాడు అవుతుంది. అంటే భాషల్లో అపవాదరహితమైన సూత్రరచన ఉండనే ఉండదు. ప్రపంచంలోని వివిధ భాషల సర్వనామాలలోనూ పదాల చివరనా కనబడుతున్న లింగవచన విభక్తులూ (ఉదాహరణకు, తెలుగులో అది, వాడు; పెద్ద-ది, పెద్ద-వాడు; హిందీలో లడకీ ఆయీ 'అమ్మాయి వచ్చింది', బిల్లీ ఆయీ 'పిల్లి వచ్చింది', లడకా ఆయా 'అబ్బాయి వచ్చాడు', కుత్తా ఆయా 'కుక్క వచ్చింది') మొదలైనవాటిలో లింగవచన ప్రత్యాయాలు వ్యాకరణ ప్రాయమైన పద వర్గాన్ని సూచిస్తున్నాయే గానీ ఆయా పదాల సహజ లింగాన్ని తెలియజేయవు. సంస్కృతంలో ద్రావిడభాషల్లో వలే సహజ లింగ వర్గీకరణ లేదు. "సంస్కృతంలో మూడు లింగాలూ శాస్త్రీయంగా ఉన్నాయ"నటం నిజం కాదు, అందులో శాస్త్రీయత ఏమీ లేదు! అవేమీ నామపదాల సహజ లింగాన్ని సూచించటం లేదు. ఉదాహరణకు, సః పురుషః - 'అతను పురుషుడు', సః దారా - 'ఆమె భార్య', సః వృక్షః - 'అది చెట్టు'; సా స్త్రీ -- 'ఆమె స్త్రీ', కానీ, సా నదీ - 'అది నది'; తత్ కలత్రమ్ - 'ఆమె భార్య', తత్ మిత్రమ్ - 'అతను మిత్రుడు', తత్ ఫలమ్ - 'అది పండు', అంటే, వ్యాకరణంలో లింగ వ్యక్తీకరణలో సంస్కృత సర్వనామాలైన 'సః', 'సా', 'తత్'ల అర్థం నామపదాల సహజ లింగాన్ని బట్టి కాక పదనిష్పాదన కోసం పదవర్గీకరణ అవసరాన్ని బట్టి ఉంటుంది. తెలుగులో ఉన్న సర్వనామ వ్యవస్థే ద్రావిడ భాషలకన్నింటికీ మాతృక అయిన మూలద్రావిడంలో కూడా ఉన్నట్లు శాస్త్రీయపద్ధతులలో చేసిన చారిత్రక పునర్నిర్మాణంతో నిరూపణ జరిగింది. కారణం, దక్షిణ మధ్య ద్రావిడ భాషలలోనూ, మధ్య ద్రావిడ భాషలలోనూ ఉత్తర ద్రావిడ భాషలైన కురుఖ్, మాల్తోలలోనూ తెలుగులో ఉన్నట్లే ప్రథమ పురుష సర్వనామాలు ఉండేవన్నమాట. ఉదా: 'అది/ ఇది' మనుష్య స్త్రీలనూ మానవేతరులనూ సూచించేవి. 'అవన్డు/ ఇవన్డు' మగవారిని సూచించేవి. తమిళం, మలయాళం, కన్నడం మొదలైన దక్షిణ ద్రావిడ భాషలలో మాత్రమే, 'అది/ ఇది' (అమహద్వాచకాలు) మానవేతర నామాలకూ; 'అవళ్/ ఇవళ్' (మహతీ వాచకాలకూ) మనుష్య స్త్రీ నామాలకూ; 'అవన్/ ఇవన్' (మహద్వాచకాలకు) పురుష నామాలకూ వాడుతారు. ఈ వాడుక సంస్కృత ప్రభావం వలన ఈ భాషలలోకి వచ్చి వుండవచ్చు. అత్యంత ప్రాచీన కాలంలో స్త్రీలను ఏకవచనంలో ప్రాకృతిక లేక ప్రకృతి సహజమైన వాటితో కలిపి ఒకే వర్గంగా ఒకే విధమైన సర్వనామాలను వాడటానికి ప్రధాన కారణం స్త్రీలు పునరుత్పత్తి శక్తి కలిగి ఉండటమే. చెట్లూ చేమలూ ఇతర సమస్త జంతుజాలం పునరుత్పత్తి సామర్థ్యం కలిగినవే. మానవ పరిణామ క్రమపు తొలి అడుగులలో, ప్రపంచాన్ని చూసే దృక్పథం నేటి కంటే భిన్నంగా ఉండేది. ఈ క్రమంలో మానవ స్త్రీలనూ ప్రకృతిలోని ఇతర అంశాలను ఒకే వర్గంగా (మహదితర/నాన్-మాస్క్యులైన్) చూడటం వెనుక ఒక లోతైన ప్రజాతుల విస్తరణా వ్యాప్తే ప్రధాన 'తర్కం'గా ఉండి ఉండవచ్చు. మానవ పరిణామ దశలో ఉన్న ప్రాచీన మానవ సమూహాలు తమ చుట్టూ ఉన్న ప్రకృతిలో ఏవి జీవాన్ని సృష్టించగలవో ఏవి కాలక్రమాన తమవంటివాటిని పెంపొందించగలవో గమనించాయి. ఈ ఉత్పాదక వర్గంలో మానవ స్త్రీలూ, జంతువులూ, పూలూ పండ్లను ఇచ్చే చెట్లూచేమలూ - ఇవన్నీ తమలాంటి మరో జీవికి జన్మనిచ్చే లేదా గింజల ద్వారా పునరుత్పత్తి చేసే అద్భుత శక్తిని కలిగి ఉన్నాయి. మనం జీవం లేదనుకొనే, పగటిన కంటికి కనపడే నింగీ, రేయిలో నింగిలో తొంగిచూసే చుక్కలూ, వానకు తడిసి పచ్చబారే నేలా, నేలపై పారే నదీ - నీరూ, పూలూ, పండ్లతో నిండే కొండలూ - అడవులూ, అలానే నిప్పూ, గాలీ... ఇవన్నీ కదిలేవీ కాలానుగుణంగా నిరంతరం మార్పుచెందేవి అయి ఉన్నై. అందుకనే వీటన్నింటినీ ఒకే తరగతి కిందికి చేర్చటం. ప్రాచీన కాలంలో పునరుత్పాదక సామర్థ్యాన్ని కలిగి వుండడాన్ని ఒక గొప్ప శక్తిగానూ స్త్రీని ప్రకృతిలో శక్తివంతమైనదిగానూ కొలవటం మొదలైంది.

# అభివృద్ధి పథంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా...జిల్లాలో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష




**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల ద్వారా తలసరి ఆదాయం పెంపుకు పలు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేసేదిశగా పలు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఎంసి బాలయోగి స్టేడియం అభివృద్ధికి 30 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని స్థానిక రైతు బజారు అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.త్రాగునీరు సమృద్ధిగా సరఫరా చేసేందుకు వాటర్ గ్రిడ్ పథకం రూ.1650 కోట్లతో మంజూరయిందని తద్వారా ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన 32 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా సమృద్ధిగా త్రాగునీరు సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్లు కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్లు విస్తరణ ట్రాఫిక్ నియంత్రణ కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలో డంపింగ్ యార్డులు, స్మశాన వాటికల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. తడి, పొడి చెత్త నిర్వహణకు స్థానికంగా ప్లాస్మా టెక్నాలజీతో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానం అమలులోనికి రానున్నదన్నారు. జిల్లాకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ముఖ్యమని సరైన ఆట స్థలాలు స్థానికంగా అందుబాటులో లేక యువత కాలువలు, గోదావరి ఏటిగట్లపై సంచరిస్తూ ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాలకు ప్రతిపాదించామన్నారు. స్థానికంగా ఉన్న ఎలక్ట్రికల్ సమస్యలను పరిష్కరించేందుకు సింగిల్ ఫేస్ కనెక్షన్లను త్రీఫేస్‌గా కన్వర్షన్ పనులు దశల వారీగా సీ.ఎం.డి పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు వీలుగా అయిన విల్లిలో 400 కె.వి విద్యుత్ కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని తెలిపారు. దీనికి సంబంధించి 64 స్తంభాలు నెల కొల్పాల్సి ఉండగా, 40 స్తంభాలను నిర్మించడం జరిగిందన్నారు. తద్వారా భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు తొలగి జిల్లాలో త్వరలో 95% విద్యుత్ సమస్యలు తీరతాయని ఆయన వెల్లడించారు. కొబ్బరి ఆకులు పడి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న దృష్ట్యా జిల్లాలో 500 కిలోమీటర్ల మేర ఇన్సులేటెడ్ విద్యుత్ వైర్ లైన్‌లో ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని తద్వారా కొబ్బరి ఆకులు పడిన విద్యుత్ సరఫరాకు ఏమాత్రం అంతరాయం కలుగదని స్పష్టం చేశారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి సాగు ఎక్కువగా ఉన్నప్పటికీ కేవలం కొబ్బరికాయలు మాత్రమే అమ్ముకునే విధానాలే కాకుండా కొబ్బరి విలువ ఆధారిత కోకో పార్క్ ఏర్పాటుపై సుమారు 100 ఎకరాలు సేకరణకు చర్యలు చేపట్టామన్నారు. తద్వారా స్థానిక కొబ్బరి రైతాంగానికి అదనపు ఆదాయం కచ్చితంగా చేకూరుతుందన్నారు. కోనసీమ ప్రాంతంలోని ప్రాముఖ్యత కలిగిన వంటకాలు ఆహార పదార్థాలు ప్రామాణికరించి నాణ్యమైన రీతిలో విక్రయాలు నిర్వహించేలా కోనసీమ ప్లాటర్ పేరిట నాణ్యమైన తినుబండారాలను విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోకో పార్కులు వివిధ రంగాల అభివృద్ధి ద్వారా ప్రస్తుతం ఉన్న తలసరి ఆదాయం 2 లక్షలను నుండి పెరిగేందుకు అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆదాయం ఉపాధి అవకాశాలను జనరేట్ చేయాలని తపనతో ఒక కొబ్బరి కోకో పార్కు ప్లాటెడ్ ప్లాట్ఫారం తయారు చేసి అందించేందుకు ముఖ్యమంత్రి వర్యులు సుముఖత వ్యక్తం చేశారన్నారు. కేవలం కొబ్బరి తాళ్లు మాత్రమే జిల్లాలో తయారవుతున్నాయని వాటిని పశ్చిమ బెంగాల్, చెన్నైవారు తమ జ్యూట్ బ్యాగులకు తాళ్లుగా వినియోగిస్తున్నారన్నారు. జియో టెక్స్టైల్స్‌ను నిర్మాణ రంగంలో రోడ్లు, కాలుగట్లు స్లాబులలో వినియోగిస్తున్నారని, ఆ దిశగా ప్రభుత్వం నిర్మాణ రంగంలో వీటి వాడకానికి నాణ్యత దృష్ట్యా అవకాశం ఇచ్చిందన్నారు. అదేవిధంగా క్వాయర్ పార్కులు ఏర్పాటుకు జిల్లాలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ఇప్పటికే అధ్యయన ప్రక్రియ జిల్లా అధికారులతో నిర్వహించి పార్కు ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఓఎన్జిసి మరో 125 గ్యాస్ వెలికి తీసే బోరు బావులను నిర్మించనున్నదని తెలిపారు.కోనసీమ ప్రాంతవాసుల రక్షణ దృష్ట్యా కేజీ బేసిన్ జాతీయ స్థాయి బోర్డు సభ్యుడుగా రాష్ట్రం నుంచి ఒకరికి ప్రాతినిధ్యం కల్పిస్తే ఈ ప్రాంత వాసులకు ఒక భద్రత రక్షణ సంక్షేమానికై వెసులు బాటు కలిగి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో సమన్వయ లోపాలు ఉత్పన్నమవుతాయన్నారు. జనాభా ప్రాతిపదికన స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు ప్రస్తుతం ఉన్న స్థలాలు కాకుండా ఇంకా 150 ఎకరాలు అవసరం అన్నారు.

# ధాన్యం మద్దతు ధరను సద్వినియోగం చేసుకోండి

## - మేడపాడు పర్యటనలో జేసి అపూర్వ భారత్





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రైతుల పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరరూ. 1775 పొందే విధంగా రైతులు వారి ధాన్యంలోని తేమ శాతాన్ని 17 శాతంలోపు ఉండేలా చూసుకుని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ రైతులకు సూచించారు. సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామంలో వరి కోత యంత్రము ద్వారా జరుగుతున్న వరి కోతను, కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని శనివారం ఆయన పరిశీలించారు. వరి కోత కోసిన వెంటనే ధాన్యం యొక్క తమ శాతం 22.4శాతం ఉండగా ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతం 15.6 శాతం వచ్చిన్నట్టు జి. మేడపాడు రైతు సేవ కేంద్రం పరిశీలనలో గుర్తించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ 17 శాతం తేమ ప్రభుత్వ కనీస నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని గ్రామంలో గల రైతు సేవ కేంద్ర ముల ద్వారా 75 కేజీల బస్తాకు రేటు రూ. 1777 లు మద్దతు ధరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. వరి కోత యంత్రము యొక్క పనితీరును కూడా పరిశీలించడం జరిగింది. వరి కోత యంత్రములో గల వ్యర్దాలు పోవుటకు ఫ్యాన్ కనెక్షన్ ఉన్నదా లేదా అనే విషయాన్ని ఆయన పరిశీలించి తప్పనిసరిగా ఆ ఫ్యాను వుండాలని సూచించారు. తదుపరి జేసి జి మేడపాడు గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సొసైటీలో ఎరువుల నిల్వలను పరిశీలించి రాబోవ పంటకు మండలంలో ఎంత వరుకు యూరియా అవసరం ఉన్నదనే విషయాన్ని మండల వ్యవసాయ అధికారి వి మురళీ ధర్‌ను అడిగి తెలుసుకున్నారు. జీవన ఎరువులైన అజోస్పెర్లమ్ ఇంక్యులేనట్, ఫాస్ఫో బ్యాక్టీరియల్ ఇంక్యులేనట్, పొటాషియం రిలిజంగ్ బ్యాక్టీరియా పనితీరును మండల వ్యవసాయ అధికారి జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. రబీ 2025 గాను సామర్లకోట మండలంలో సుమారుగా 24,400 ఎకరాలలో వరి సాగు జరిగినదని, దాని ద్వారా సుమారు 88,845 మెట్రిక్ టన్నులు ధాన్యం ఉత్పత్తి వస్తుందని ఏవో తెలిపారు. అలాగే "ప్రీ మాన్సూన్ డ్రై సౌయింగ్" ద్వారా 31 రకాల విత్త నాలను రబీ పంట కోత కొయ్యడానికి ఐదు రోజులు ముందు వెదజల్లడం ద్వారా భూసారం మెరుగు పడటానికి ఉపయోగపడుతుందని జేసికి ఆయన వివరించారు.

అనంతరం జేసీ జి మేడపాడు రైతు సేవ కేంద్రము సిబ్బంది, సొసైటి కార్యాలయ సిబ్బంది పనితీరుపై, వారిని పర్య వేక్షిస్తున్న మండల వ్యవసాయ అధికారి విధులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి నాయక్, కాకినాడ సబ్ డివిజన్ ఎడిఎ కె దుర్గాలక్ష్మి, జి.మేడపాడు సొసైటీ చైర్పర్సన్ పి వీర భావన్నారాయణ (రవిబాబు), సొసైటి సిఈఓ ఎం శ్వేత, సామర్లకోట ఏఈవో రూప జి.మేడపాడు రైతు సేవ కేంద్ర విఎఎలు బి దినేష్, ఎన్ నాయుడు, పిపిఇ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

## - బంకుల తనిఖీల్లో తహశీల్దార్ హెచ్చరికలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** డీజిల్, పెట్రోల్ కృతిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెట్రోల్ బంకుల యజమానులను తహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి హెచ్చరించారు. పెద్దాపురం పట్టణం, మండల పరిధిలో పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో పెట్రోలు, డీజిల్ అందుబాటులో లేవని వచ్చిన ఫిర్యాదులపై తహసిల్దార్ స్పందించి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పెద్దా పురం పట్టణం, మండల పరిధిలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేసి ప్రస్తుత స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. బంకు నిర్వహకులు బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎప్పటికప్పుడు ప్రతి పెట్రోల్ బంక్‌పై నిఘా ఉంచి వినియోగదారులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఎమ్మెస్వో భారతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

# కరప మండలంలో పెట్రోల్ బంకులపై తహసిల్దార్ తనిఖీలు



**కరప, (రాజధాని వార్తలు):** పెట్రోల్, డీజిల్ కొరత సమస్యపై అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశాల మేరకు కరప మండల తహసిల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ శనివారం పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. పెనుగుదురు, కొరుపల్లి ప్రాంతాల్లో ఇంధన కొరత కారణంగా రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు జనసేన నాయకులు ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని నడకుదురు, పెనుగుదురు, కొరుపల్లి, వేళంగి ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులను తహసిల్దార్ స్వయంగా పరిశీలించారు. పెట్రోల్, డీజిల్ కొరతకు గల కారణాలను ఆరా తీసిన ఆయన, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. వాహనదారులు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుని, ప్రజలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో ఆర్ఐ పవన్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళి, కరప సొసైటీ అధ్యక్షులు సైనవరపు భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో వైభవంగా హనుమాన్ శోభా యాత్ర

## - ఆర్ & బి జంక్షన్ వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు
## - హనుమాన్ శోభా యాత్రలో భారీ సంఖ్యలో భక్తులతో కలిసి పాల్గొన్న గంకల కవిత అప్పారావు యాదవ్ - శోభాయాత్రలో భక్తిభావంతో వేలాదిగా పాల్గొన్న భక్తులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో శనివారం హనుమాన్ విజయోత్సవ కమిటీ అధ్వర్యంలో హనుమాన్ శోభా యాత్ర నిర్వహించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం తరుపున నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆధ్వర్యంలో ఆర్ & బి జంక్షన్ వద్ద ర్యాలీ ప్రారంభించారు. నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ర్యాలీ ఆర్ & బి జంక్షన్ నుంచి ఆర్ కె బీచ్ వరకు కొనసాగించారు. ఈ ర్యాలీలో జీవీఎంసీ 48వ వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, మాజీ జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అధిక సంఖ్యలో వార్డు తరుపున ప్రజలతో పాల్గొని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి భక్తిభావంతో కాషాయ జెండాలతో ర్యాలీగా వెళ్లారు. భక్తులు కాషాయి టోపీలు, కండువాలు ధరించి, ఆంజనేయస్వామి చిత్రం ఉన్న జెండాలను ద్విచక్ర వాహనాలకు కట్టి 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను కాపాడేందుకు కులమతాలకు అతీతంగా నిర్వహించే హనుమాన్ విజియోత్సవ ర్యాలీలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు తమ వంతు కృషి చేయాలన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో నగరం మార్మోగింది, కాషాయ జెండాలతో భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. హిందూ బంధువులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని, సాంస్కృతిక స్ఫూర్తిని చాటారు.

## ఆ బయోపిక్‌లో సాయి పల్లవి తప్ప మరో ఆప్షనే లేదట!



భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన గాన కోకిల ఎం.ఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌పై ఇండస్ట్రీలో మళ్లీ చర్చలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఫైనల్ చేసినట్టు వస్తున్న సమాచారం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మధ్యలో పలు పేర్లు వినిపించినప్పటికీ, మేకర్స్ మాత్రం సాయి పల్లవిని తప్ప మరెవరినీ ఈ పాత్ర కోసం పరిగణనలోకి తీసుకోవడంలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేష్ సంయుక్తంగా నిర్మించనున్నారని సమాచారం. ఇటీవల ఈ బయోపిక్ నుంచి సాయి పల్లవి తప్పుకుందనే వార్తలు, అలాగే ఆమె స్థానంలో రుక్మిణి వసంత్‌ను తీసుకున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఈ వార్తలన్నింటినీ మేకర్స్ పూర్తిగా ఖండించినట్టు తెలుస్తోంది. ఎం.ఎస్ సుబ్బులక్ష్మిలాంటి గొప్ప వ్యక్తిత్వాన్ని తెరపై ప్రతిబింబించాలంటే సాయి పల్లవి లాంటి నటి అవసరమని టీమ్ గట్టిగా నమ్ముతోందట. ఆమె నటనలో ఉన్న సహజత్వం, క్లాసికల్ లుక్, డెడికేషన్‌లాంటి క్వాలిటీస్ ఆమెను ప్రత్యేకంగా నిలబెడతాయని భావిస్తున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌లో ఆమెనే కొనసాగిస్తున్నామని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో, ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌ను తెరకెక్కించనుండటం ఈ ప్రాజెక్ట్‌కు మరో బలంగా మారింది. జెర్సీ వంటి భావోద్వేగభరితమైన సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న ఆయన, ఎం.ఎస్ సుబ్బులక్ష్మి జీవితాన్ని కూడా అదే స్థాయిలో ఎమోషనల్‌గా, నిజాయితీగా చూపిస్తాడనే నమ్మకం ప్రేక్షకుల్లో ఉంది. ఇక సంగీత దర్శకుడు అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించనుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఒక గొప్ప సంగీత విద్వాంసురాలి జీవితం నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా కావడంతో మ్యూజిక్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించనుంది. మొత్తానికి, సాయి పల్లవి లాంటి ప్రతిభావంతమైన నటి ఈ బయోపిక్‌లో ప్రధాన పాత్ర పోషించడం, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, అనిరుధ్ సంగీతం ఇవన్నీ కలిసివచ్చి ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ఆసక్తికరంగా మార్చుతున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, త్వరలోనే మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఫస్ట్ కాపీ చూసిన ప్రొడ్యూసర్ షాక్.. వదలా మూవీపై జగపతిబాబు కామెంట్!



ఫ్యామిలీ హీరోగా అలరించి, విలన్‌గా భయపెట్టిన జగపతి బాబు ఇప్పుడు 'వదలా' అనే ఇంట్రెస్టింగ్ మూవీతో మన ముందుకు వస్తున్నారు. సీనియర్ హీరోయిన్ లయ చాలా కాలం తర్వాత మళ్లీ జగపతి బాబుతో జతకట్టడం విశేషం. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. సినిమా అవుట్‌పుట్ చూసి నిర్మాత షాకయ్యారని, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుందని జగపతిబాబు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**జగపతిబాబు కొత్త ప్రయోగం:**

ఒకప్పుడు ఫ్యామిలీ ఆడియన్స్‌కు ఫేవరెట్ హీరోగా ఉన్న జగపతిబాబు, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా దూసుకుపోతున్నారు. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'వదలా'. ఆకెళ్ళ వి.కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జగపతిబాబు తనదైన శైలిలో ఈ సినిమాలో సరికొత్త నటనను కనబరిచినట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది.

**నిర్మాత నమ్మకం.. 50 కోట్ల వసూళ్లు!:**

ఈ సినిమా ఫస్ట్ కాపీ చూసిన తర్వాత నిర్మాత కిషోర్ చాలా ఎగ్జైట్ అయ్యారట. జగపతిబాబు స్వయంగా చెబుతూ.. "సినిమా చూశాక నిర్మాత చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఎవరొచ్చినా సినిమాను ఇప్పుడే అమ్మొద్దు, ఇది ఖచ్చితంగా రూ.40 నుంచి రూ.50 కోట్లు వసూలు చేస్తుంది" అని ఆయన అన్నట్లు వెల్లడించారు. సినిమా క్వాలిటీ అంత బాగుందని, నెట్‌ఫ్లిక్స్ లేదా అమెజాన్ ప్రైమ్ వంటి పెద్ద ఓటీటీ ప్లాట్‌ఫారమ్స్ కొనే స్థాయిలో మూవీ ఉందని జగ్గూభాయ్ చెప్పుకొచ్చారు.

**లయతో మళ్ళీ కెమిస్ట్రీ:**

ఈ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ లయ. ఒకప్పుడు జగపతిబాబు, లయ కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్‌కు పండగే అని చెప్పాలి. ఇందులో లయ లీడ్ రోల్ పోషిస్తుండగా, ప్రీతిక శ్రీనివాస్ ఒక కీలక పాత్రలో నటించారు. పాత రోజులను గుర్తు చేస్తూనే సరికొత్త కథతో వీరిద్దరూ అలరించబోతున్నారు.

**టీమ్ కష్టం.. టెక్నికల్ క్వాలిటీ:**


సినిమా ఇంత బాగా రావడానికి కెమెరామెన్ చోటా కె. నాయుడు ఇచ్చిన క్వాలిటీనే కారణమని జగపతిబాబు ప్రశంసించారు. తమ్మారెడ్డి భరద్వాజ, కిషోర్ నాయుడు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సినిమా కోసం ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పని చేశారని, అందుకే అవుట్‌పుట్ అంత అద్భుతంగా వచ్చిందని టీమ్ చెబుతోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. టీజర్‌తోనే ఉత్కంఠ రేకెత్తించిన 'వదలా' బాక్సాఫీస్ వద్ద జగపతిబాబుకు మరో పెద్ద హిట్ ఇస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ముఖ్యంగా జగపతిబాబు–లయ కాంబినేషన్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్ కానుంది. త్వరలోనే చిత్ర యూనిట్ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించనుంది. మరి జగపతిబాబు నమ్మకాన్ని నిలబెడుతూ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి!

## అఖిల్ మూవీకి మళ్లీ బ్రేక్.. ఇంకెప్పుడు వచ్చేది?



టాలీవుడ్‌లో యంగ్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే టార్గెట్‌తో ముందుకెళ్తున్న అక్కినేని అఖిల్ కు మాత్రం అదృష్టం ఇంకా పూర్తిగా కలిసి రావడం లేదని ఇప్పుడు సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి. దాదాపు పదేళ్ల క్రితం హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్, ఇప్పటికీ ఒక సాలిడ్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నా.. బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు మాత్రం అందడం లేదు. ఈ నేపథ్యంలో అఖిల్ ఎంతో ఆశలు పెట్టుకున్న తాజా చిత్రం లెనిన్‌కు కూడా వరుస అడ్డంకులు ఎదురవుతున్నాయి. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న ఆ చిత్రం విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతోంది. అయితే ఆ సినిమాకు స్టార్టింగ్‌లోనే కొన్ని ఆటంకాలు ఎదురయ్యాయి. మొదట హీరోయిన్‌గా ఎంపికైన శ్రీలీల ఒక షెడ్యూల్ కూడా పూర్తి చేసిన తర్వాత, డేట్స్ సమస్యల కారణంగా ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. దీంతో ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. ఆ మార్పుల కారణంగా షూటింగ్ కొంత ఆలస్యమైనా, చివరకు పూర్తి అయినట్లు సమాచారం. కానీ అసలు సమస్యలు విడుదల విషయంలో మొదలయ్యాయి. మొదట సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అదే రోజు మరో భారీ చిత్రం పెద్ది విడుదలవుతుందనే ప్రకటనతో, విడుదల తేదీని మే 1కి మార్చారు. అయితే ఆ తేదీకి కూడా సినిమా సిద్ధంగా లేకపోవడంతో, మరోసారి వాయిదా పడింది. రీసెంట్‌గా జూన్ 26న లెనిన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కానీ ఇక్కడ కూడా అఖిల్‌కు లక్ కలిసి రాకపోవడం గమనించాల్సిన విషయం. ఎందుకంటే భారీ అంచనాల ఉన్న పెద్ది సినిమాను జూన్ 25న విడుదల చేయనున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు ఒక కార్యక్రమంలో వెల్లడించారు. అంటే లెనిన్‌కు ఒకరోజు ముందే పెద్ద సినిమా పోటీగా రానుంది. ఇలాంటి పరిస్థితుల్లో లెనిన్ జూలైకి వాయిదా పడే అవకాశం ఉందని టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. హై బడ్జెట్, భారీ అంచనాలతో తెరకెక్కుతున్న పెద్ది వంటి చిత్రంతో పోటీ పడటం లెనిన్ టీమ్ కు రిస్క్‌గా మారే అవకాశం ఉంది. అందుకే విడుదల తేదీని మార్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నిసార్లు వాయిదా పడుతున్నా.. చివరికి సినిమా విజయం మాత్రం కంటెంట్‌పై ఆధారపడి ఉంటుంది. ఎంత ఆలస్యమైనా మంచి కథ, ఆకట్టుకునే ప్రదర్శన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. మరి అఖిల్‌కు ఎంతో కీలకమైన లెనిన్ ఎలాంటి రిజల్ట్‌ను సాధిస్తుందో వేచి చూడాలి.

## పోలీస్‌గా సంయుక్త మీనన్... ది బ్లాక్ గోల్డ్ లో మాస్ అవతార్!




టాలీవుడ్‌లో లేడీ ఓరియెంటెడ్ సినిమాల దిశగా మరో ఆసక్తికరమైన అడుగు పడింది. సంయుక్త మీనన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న హై ఓక్టేన్ యాక్షన్ డ్రామా ది బ్లాక్ గోల్డ్ ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు యోగేష్ కేఎంసీ దర్శకత్వం వహిస్తున్నారు. నిజ జీవితంలో చోటుచేసుకున్న షాకింగ్ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకోవడం విశేషం. కేవలం 60 రోజుల్లోనే మొత్తం షూటింగ్ పూర్తి చేయడం టీమ్ ప్లాన్‌కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇటీవల చిత్రబృందం రిలీజ్ చేసిన సంయుక్త లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆమె కనిపించిన తీరు నిజ జీవిత పోలీస్ అధికారిని గుర్తు చేసేలా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె లుక్‌లో ఉన్న సీరియస్‌నెస్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ ప్రెజెన్స్ ఇన్నవీ కలిపి ఒక పవర్‌ఫుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తున్నాయి. మేకింగ్ వీడియోలో కూడా ఈ పాత్ర కోసం తీసుకున్న కష్టాన్ని స్పష్టంగా చూపించారు. ప్రతి సీన్‌లో రియాలిటీకి దగ్గరగా ఉండేలా డైరెక్టర్ స్పెషల్ కేర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా కథ తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న బొగ్గు సిండికేట్ అక్రమ కార్యకలాపాల చుట్టూ తిరుగుతుంది. బెల్లంపల్లి, కాగజ్‌నగర్ వంటి రియల్ కోల్ మైన్ ప్రాంతాల్లో షూటింగ్ జరపడం ద్వారా కథకు సహజత్వం తీసుకొచ్చారు. అలాగే హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రూపొందించిన సెట్స్‌లో కీలక సన్నివేశాలు షూట్ చేశారు. కథలో సంయుక్త పోషిస్తున్న నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ పాత్ర చుట్టూనే మెయిన్ కథంతా నడుస్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా చట్టాన్ని నిలబెట్టాలనే ఆమె పోరాటం ఈ సినిమాకు మేజర్ హైలైట్‌గా నిలవనుంది. టెక్నికల్‌గా కూడా ఈ సినిమా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కినట్టు సమాచారం. యాక్షన్ సన్నివేశాల కోసం ఒకేసారి ఐదు కెమెరాలతో షూటింగ్ చేయడం ద్వారా గ్రాండ్ విజువల్ ఎఫెక్ట్‌ను అందించారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో ఇంత భారీ స్థాయిలో యాక్షన్ ఎలిమెంట్స్ చూపించడం అరుదుగా కనిపించే విషయం. ఈ విషయంలో ది బ్లాక్ గోల్డ్ కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సినిమా డబ్బింగ్, రీరికార్డింగ్ దశలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేసే అవకాశముంది. కంటెంట్, స్కేల్, సంయుక్త మీనన్ పవర్‌ఫుల్ పాత్ర.. ఇవన్నీ కలిపి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కొత్త చర్చలకు దారి తీయనుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

# కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది : మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

## - వైకాపా పాలనలో మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లేకపోతే అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్యమంత్రి జగన్‌తో మాట్లాడి మద్దతు ధర ఇప్పించారు : మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక బెల్లాన కన్వెన్షన్‌లో నియోజకవర్గ, గ్రామ కమిటీల విస్తృతస్థాయి సమావేశం మరియు నూతనంగా నియమింపబడ్డ మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవరావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ కో-ఆర్డినేటర్ బూడి వెంకట్రావుల పదవి స్వీకరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొత్స సత్యనారాయణ ఒక్క పింఛన్ మొత్తం పెంచడం తప్ప, కూటమి ప్రభుత్వం ఈ రెండు ఏళ్లలో మిగిలిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను సైతం చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకేసారి తల్లి ఖాతాలో 13,500 జమ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు విడతలగా ఆ మొత్తాన్ని జమ చేస్తూ కొందరికి ఎగనామం పెట్టిందన్నారు. ఉపాధి హామీ అంతా దోల్ల చేశారని, వంతుల వారీగా కూలీలకు పని కల్పించడం సిగ్గుచేటు అన్నారు. రైతుల పరిస్థితి మరి అద్వానంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయడమంటే ఇలాగేనా అని ప్రశ్నించారు. మూడు లక్షల 45 వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం పనిలో తెలుగుదేశం నేతలు నిమగ్నమై ఉన్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం బాధాకరమన్నారు. గీతం యూనివర్సిటీకి ఐదువేల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను దారాదత్తం చేయడం ఈ ప్రభుత్వ దోపిడీకి నిదర్శనం అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నియోజక అభివృద్ధిని పక్కనపెట్టి, తన వ్యక్తిగత అభివృద్ధి కోసం అవినీతిలో ముందంజలో ఉన్నారని విమర్శించారు. తండ్రి, కొడుకులు ఇద్దరు అవినీతి కార్యక్రమాలు చేయడంలో ఆరితేరారన్నారు. రెండేళ్లు గడుస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి జాడలు మచ్చుకైన కనిపించడం లేదని అన్నారు. పరిశ్రమలు తెచ్చే సత్తా, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే సత్తా మంత్రి కొండపల్లి శ్రీనివాసులో లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ, ఈ ప్రభుత్వానికి దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపై లేదన్నారు. ఈ రెండేళ్ళలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఆ హామీని మరిచారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో వైయస్సార్సీపి అనుకూల ఓట్లు తొలగించమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్వయంగా రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ప్రజాబలం తమకే ఉందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం నిర్మించిన ఆసుపత్రులను, వేయించిన తారు రోడ్లను మాత్రమే ప్రారంభోత్సవాలు చేశారని మాజీ ఎమ్మెల్యే బొత్స అన్నారు. అదేవిధంగా గ్రామాలలో సిమెంటు రోడ్లు వేయించడం తప్ప ఇంకా చేసిన అభివృద్ధి ఏమీ లేదని బొత్స ఎద్దేవా చేశారు.వైసీపీ పాలనలో మొక్కజొన్నకు ధర లేకపోతే అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్యమంత్రి జగన్‌తో మాట్లాడి మొక్కజొన్నకు మద్దతు ధర ఇప్పించారని బొత్స గుర్తు చేశారు. అలాగే ఇదే సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పల నాయుడు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో పార్టీ నాయకుల నిర్లక్ష్యము, మితిమీరిన ధీమా కారణంగానే ఓడిపోయామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లోనైనా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎరువులు, విత్తనాలు దగ్గర నుంచి రైతు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ అన్నారు. అనంతరం నూతనంగా నియమింపబడ్డ మండల పార్టీ అధ్యక్షులుగా పల్లి సంజీవరావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ కోఆర్డినేటర్ గా బూడి వెంకట్రావు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు సిరిపురపు జగన్మోహనరావు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మూకల చలం నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిరుబండి జైహింద్ కుమార్, జడ్పిటిసిలు గార తౌడు, వర్రీ నరసింహమూర్తి, రౌతు రాజేశ్వరి, ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, వైస్ ఎంపీపీ కర్రీ శ్రీదేవి, నాయకులు కర్రీ నానాజీ, కర్రీ రామనాయుడు, ఎంపీపీలు పిరుబండి హైమావతి,గేదెల సింహాద్రి అప్పలనాయుడు, సి.హెచ్.చిన్నమనాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ వేమిలి ముత్యాల నాయుడు, జిల్లా క్రికెట్ సంఘం మాజీ కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.


# ఆదర్శవంతమైన గ్రామంగా కురసింగి

## - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**సీతంపేట, (రాజధాని వార్తలు):** పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలంలోని కురసింగి గ్రామం ముస్తాబు చేసుకొని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి కొనియాడారు. గ్రామాల రూపురేఖలను మార్చి, వాటిని ప్రతీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'గ్రామ ముస్తాబు' కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. గురువారం సీతంపేట మండలం కురసంగి గ్రామంలో ఏర్పాటు చేసిన 'గ్రామ ముస్తాబు' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డోలి రహిత జిల్లాగా మన్యంను తీర్చిదిద్దుతున్నామని, అందులో భాగంగా మారుమూల గిరిజన గ్రామమైన కురసింగికి బీటీ రోడ్డును నిర్మించుకోవడం గర్వకారణమని అన్నారు. అలాగే విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించి మొదలుపెట్టిన ముస్తాబు, నేడు ఫ్యామిలీ ముస్తాబు, గ్రామ ముస్తాబు కావడం ఆనందదాయకమన్నారు. ఈ గ్రామాన్ని ముస్తాబు చేసి అద్భుతమైన, సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన గ్రామస్తులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గ్రామ ప్రధాన ద్వారం దగ్గర నుంచి గ్రామం లోపల వరకు ఎక్కడా చెత్త కనిపించకుండా చేసారన్నారు. ఇక్కడ స్కూల్ ముస్తాబు చేశారని, వృధాగా ఉన్న స్థలాన్ని పార్కుగా మార్చారని పేర్కొన్నారు. పిల్లలు ఆడుకునేందుకు, ఆస్వాదించేందుకు ఊయల కూడా ఏర్పాటుచేశారని, రహదారులను పరిశుభ్రంగా ఉంచారని, సమావేశాలకు సామాజిక భవనం కూడా ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు ఈ నియోజకవర్గంపై చొరవ చూపుతూ, రహదారుల నిర్మాణాలు చేయిస్తున్నారని గుర్తుచేశారు. ఈ గ్రామాన్ని ఇంత అద్భుతంగా తయారుకావడం మరిన్ని గ్రామాలకు స్ఫూర్తి అయిందని తెలిపారు. సూర్యమండలం పేరుతో విభిన్న కాయగూరల పంటలను వేసుకొని పండించుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాల్గొని కార్యక్రమ విశిష్టతను వివరించారు. గర్భిణీలకు సీమంతాలు చేపట్టారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి గ్రామం పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. ముస్తాబుతో వీధులు, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. పాఠశాలలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. పాఠశాలలు మరియు వీధుల్లో కనీస సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. కురసంగి గ్రామంలో చేపట్టిన ఈ పనులు మిగిలిన గ్రామాలకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ & ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


# విద్యార్థుల నిజాయితీ -దొరికిన సెల్ ఫోను, డబ్బులు అప్పగింత



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని మర్రివలస ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరోసారి తమ నిజాయితీని నిరూపించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకల చంద్రరావు విద్యార్థుల్లో విలువలు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "నేను చేసిన మంచి పని పుస్తకం" మంచి ఫలితాలను ఇస్తుందని ఈ సందర్భంగా చంద్రరావు గురువారం విలేకరులకు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి దిలీప్‌కు రెండు రోజుల క్రితం సాలిపేట మార్గ మధ్యలో ఒక మొబైల్ ఫోన్ దొరికింది. దిలీప్ ఆ ఫోనును ప్రధానోపాధ్యాయులకు అప్పగించాడు. అలాగే గాయత్రి అనే విద్యార్థినికి టి. భూర్జివలస శివాలయం దగ్గర ఒక పర్సుతో 2500 రూపాయలు దొరికాయి. ఈ మొత్తాన్ని కూడా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ దొరికిన సెల్ ఫోను, నగదు సంబంధిత వ్యక్తులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రరావు తెలిపారు. తాను పాఠశాలలో ప్రారంభించిన నేను చేసిన మంచి పని పుస్తకం మంచి ఫలితాలను ఇవ్వడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా చంద్రరావు తెలిపారు. ఈ మంచి పనిని పాఠశాల పుస్తకంలో నమోదు చేశామన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం


**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో సీతారాములకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష, కృష్ణ తేజలు వేదమంత్రాలు నడుమ సీతారాములకు కళ్యాణ మహోత్సవం గవించారు.ముందుగా గురువారం ఉదయం సీతారాములకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు భక్తులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ పాలన "పిచ్చి తుగ్లక్ పాలన" : జమ్మలమడక


## - విశాఖలో వాకింగ్‌కే ఫీజులా?

**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన "పిచ్చి తుగ్లక్ పాలన"లా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి తీవ్రంగా విమర్శించారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లా డుతూ విశాఖపట్నం ప్రజలు విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకున్న తాజా నిర్ణ యం ప్రజలను షాక్‌కు గురి చేసిందన్నారు. నగరం లోని పార్కులు, స్టేడియంలలో వాకింగ్ చేయాలంటే ప్రతి వ్యక్తి రూ. 750 చెల్లించాల్సిందిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోందని తెలిపారు. ప్రతిరోజూ వేల సంఖ్యలో ప్రజలు ఆరోగ్యం కోసం వాకింగ్ చేస్తుంటారని, వారిపై ఇలా బలవంతపు వసూళ్లు చేయడం సరైనది కాదని ప్రశ్నించారు. ఖరీదైన జిమ్‌లు, హెల్త్ క్లబ్బులకు వెళ్లలేని పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఇప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఇలాంటి నిర్ణయాలు భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆమె వ్యాఖ్యానించారు. పేద, మధ్య తరగతి ప్రజలు



ఎలాంటి పన్నులు వేసినా చెల్లిస్తారనే భావనతో ప్రభుత్వం వ్యవహరిస్తుందా అని ప్రశ్నించారు. ఇక మరోవైపు, కార్పొరేట్ ఆస్పత్రులు మరియు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పేదలకు ఉచిత వైద్యం అందడంలో సమస్యలు తలెత్తుతున్నాయని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు.

# టిడిపి నుంచి వైకాపాలోకి...వైకాపా తీర్థం పుచ్చుకున్న 50 కుటుంబాల యువకులు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** టిడిపి నుంచి 50 కుటుంబాల యువకులు గురువారం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. గురువారం జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో గజపతినగరం మేజర్ పంచాయతీకి చెందిన 50 కుటుంబాల యువకులు మాజీ ఉప సర్పంచ్ కర్రీ రామునాయుడు, రూమ్కాన భాస్కరరావు, వైస్ ఎంపీపీ కర్రీ శ్రీదేవి, కర్రీ నానాజీ, ఆల్తి రామనాయుడు ఆధ్వర్యంలో టిడిపి పార్టీని వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు. జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పలనరసయ్య వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

## - రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆర్థికంగా, సామాజికంగా వెనుక బడిన రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని నవ్యాంధ్రప్రదేశ్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లూరులోని ప్రెస్ క్లబ్లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే రజక వృత్తిదారులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాల సదుపాయం కల్పించాలని కోరారు. తమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీని కొంతమందితో ఎన్నుకున్నామన్నారు జిల్లా అధ్యక్షుడిగా హనుమంతరావు, మహిళా జిల్లా అధ్యక్షురాలుగా అల్లూరు కృష్ణవేణి, జిల్లా జాయింట్ కార్యదర్శిగా బిట్రగుంట వేణు, నెల్లూరు రూరల్ అధ్యక్షుడిగా చిరంజీవిని ఎన్నుకున్నామన్నారు. మిగతా సభ్యులను, మండల స్థాయి కమిటీలను త్వరలో ఎన్నుకుంటామని వెల్లడించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మహిళ అధ్యక్షురాలు జిల్లా జాయింట్ సెక్రెటరీ నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు.

# నాణ్యమైన సరుకులను తక్కువ ధరలకు అందించడమే లక్ష్యం : రాజేష్





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట పట్టణంలోని బజార్ స్ట్రీట్లో రాజేష్ ట్రేడర్స్‌ను అంగరంగ వైభవంగా గురువారం నాడు ప్రత్యేక పూజలతో ముఖ్య అతిధుల సమక్షంలో గ్రాండ్ ఓపెనింగ్‌ను యాజమాన్యం రాజేష్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రేణిగుంట మండల అధ్యక్షులు ముని చంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా ఏ.ఎన్.ఆర్ కాలనీ సుబ్బయ్య రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజేష్ ట్రేడర్స్ యాజమాన్యం రాజేష్ మాట్లాడుతూ రేణిగుంట పట్టణ ప్రజలకు నాణ్యత, ప్రతి ఒక్కరికి తక్కువ ధరలకు అందుబాటులో ఉండే విధంగా హోం డెలివరీ అందిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏ.ఎన్.ఆర్ కాలనీ సుబ్బయ్య, హరీష్, వినయ్, నరేష్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడా విజయవంతం

## - ప్రత్యేక భూమికను పోషించిన అంగన్‌వాడీలు - పిల్లలు స్క్రీన్ టైమ్‌పై తల్లితండ్రులకు సూచనలు : ఐసీడీఎస్ వావిళ్ళ సెక్టర్ సూపర్‌వైజర్ కోటేశ్వరి





**విడవలూరు, (రాజధాని వార్తలు):** చిన్నారులు కృత్రిమ ఆహారములు జంక్ ఫుడ్‌లులాంటివి తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటిపై తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమంను పోషణ పక్వాడ ద్వారా గురువారం, రామతీర్థం పంచాయితీ ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంములో నిర్వహించడం జరిగింది. తల్లితండ్రులకు, పిల్లలకు వావిల్ల సెక్టర్ సూపర్ వైజర్ కోటేశ్వరి సూచించారు. పుట్టిన బిడ్డ మొదటి అరేళ్లల్లో మెదడు అభివృద్ధి పెంచడం, చిన్నారులు ఎదుగుదల మెదడు వికాసములో కుటుంబ సభ్యులు తల్లితండ్రులు పాత్రపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టిక ఆహారాన్ని అందించడములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక భూమికను పోషిస్తున్నాయని సూపర్ వైజర్ కోటేశ్వరి అన్నారు. జంక్ ఫుడ్ బదులుగా, చిరు ధాన్యాలతో చేసిన ఆహారాన్ని ఇవ్వడం, చిన్నారులకు ఆటలు ద్వారా విద్యను అందించాలని అన్నారు. సెల్ ఫోన్‌ల ద్వారా కలిగే అనారోగ్య సమస్యలు గురించి వివరించారు.

పిల్లలు స్క్రిన్ టైమ్ తగ్గింపుపై సూచనలు ఇచ్చారు. గర్భిణీలు బాలింతలకు పోషకహారంపై అవగాహన కల్పించారు. రామతీర్థం ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ టీచర్‌లు రూతమ్మ, కొమారి విజయ, గంగమ్మ, ప్రసున్న, మంగమ్మ, మాధవి, రామతీర్థం టీచర్లు కామాక్షి, తిరుపతమ్మ, ధనలక్ష్మి, స్థానిక పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# అనంతబాబును అరెస్ట్ కోరుతూ దళిత సంఘాలు నిరసన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** దళిత యువకుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులైన అనంతబాబు దంపతులను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సామర్లకోట బ్రౌన్ పేట్ సెంటర్లో గల డా.అంబేద్కర్ పార్కులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన మన రాష్ట్రంలోనే గతంలో చోటుచేసుకుందని దళిత సంఘాల నాయ కులు అందుగుల జార్జి చక్రవర్తి పేర్కొన్నారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న అనంత బాబు సాక్షులను భయభ్రాంతులకు గురి చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరారీలో ఉన్న అనంతబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్సీ అనంత బాబును అరెస్ట్ చేయాలని నిరసన చేపట్టడం జరిగిందన్నారు. తక్షణమే అరెస్టు చేయని నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరూ ఉద్యమం చేపట్టడం జరుగుతుందని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మణికుమారి, నాయకులు దాట్ల శ్రీనివాస్, కాళ్ళ రవీంద్రబాబు, గొల్లపల్లి సత్యనారాయణ, కాపవరపు కుమార్, గొల్లపల్లి కామరాజు, పోలిపల్లి బాబి, గోర్తి సత్యనారాయణ, ఆర్.నవీన్, మెండెం సరయ్య, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చేసేది కొండంత - ఇచ్చేది గోరంత

## - ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన




**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** అంగన్వాడీల చేత గొడ్డు చాకిరీ చేయించుకుని కనీస వేతనాలివ్వడంలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని అంగన్వాడీలు మండిపడ్డారు. తమ న్యాయపరమైన పది డిమాండ్లను పరిష్కరించాలంటూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద గురువారం సిఐటియు, ఐఎఫ్టీయూ అనుబంధ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ధనలక్ష్మి, స్వర్ణ సంయుక్తంగా మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి చట్టప్రకారం గ్రాట్యూటీ అందించడం లేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ చనిపోతే, చనిపోయిన రోజే ఇవ్వాల్సిన మట్టి ఖర్చులను తాత్సారం చేస్తున్నారని తెలిపారు. హెల్పర్ల ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా జారీ చేసిన జీవో 5 వల్ల రాజకీయ ప్రమేయం పెరిగి స్థానికంగా ఉన్నవారికి అన్యాయం జరుగుతుందన్నారు. అంగన్వాడీలకు సాధారణ వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.26 వేలు కనీస వేతనమివ్వాలన్నారు. యాప్‌ల యాతన తగ్గించాలన్నారు. అంగన్వాడీయేతర పనులకు అంగన్వాడీలను వినియోగించకూడదని సూచించారు. అంగన్వాడీలను విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమికీ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, రేవతి, రాజ్యం, శోభ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులైన నక్కల జాతికి తెలుగుదేశం పార్టీ

## - ఎన్డీఏ కూటమి ఎప్పుడు అండగా ఉంటుంది : సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** గిరిజనుల అయినటువంటి నక్కల జాతికి తెలుగుదేశం పార్టీ,ఎన్డీఏ కూటమి ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య అన్నారు. నెల్లూరు ఐటిడిఏ గిరిజన కార్యాలయంలో 100 మంది నక్కల జాతికి చెందిన వారు వారి వ్యాపారానికి సం బంధించిన ఎక్కడైనా తిరునాళ్ళు జరిగితే లైసెన్సులు, ఐడెంటి కార్డులు కావాలని కోరారు. అలాగే వారు తిరుమల, తిరుపతి శ్రీకాళహస్తి, శ్రీశైలం దేవస్థానాల వద్ద పూసలు దండలు అమ్ముకోవడానికి అంగళ్లకు లైసెన్సులు ఇవ్వాలని కోరారు. దీంతో ఆయన మాట్లాడుతూ మీరు కోరిన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని పోయి వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎం.సుబ్బయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నక్కల కమ్యూనిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా మట్టం శ్రావణి రెడ్డి

## - భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు





**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించి, టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని ఇవ్వడం జరి గింది. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డికి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పదవి రావడం పట్ల చెన్నూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆనందోత్సవంతో హర్షం వ్యక్తం చేశారు. చెన్నూరు గ్రంథాలయం సెంటర్లో టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఆమెకు సన్మాన సభను ఏర్పాటు చేసి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించి 20 కేజీల కేక్‌ను ఆమె చేతులు మీదుగా కటింగ్ చేయించారు. అనంతరం భారీగా బాణాసంచా పేల్చి, అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరైన గూడూరు 24 సోసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో రాజకీయాల్లోకి ఆరంగ్రేటం చేసి గూడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పదవిని చేపట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకులు పడాల వెంకటరత్నయ్య మాట్లాడుతూ...మట్టం శ్రావణి రెడ్డి నిరంతరం ప్రజాసేవలో ఉంటుందని, గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలనైనా ఆమె దృష్టికి వచ్చిన వెంటనే గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం మార్గం చూపుతోందని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో మెలుగుతూ, పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ముఖ్య అనుచరులుగా ఉంటూ 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేసి తెలుగుదేశం పార్టీకి విధేయురాలుగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీలో నాకు చోటు కల్పించి, రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంలో నాకు సహాయ, సహకారాలు అందించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వ్యాపారవేత్త కొండపాటి గంగా ప్రసాద్, పెంచలకోన ఆలయ కమిటీ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నాపై నమ్మకంతో నా వెంట నడిచిన కార్యకర్తలకు, అభిమానులకు, గ్రామ ప్రజలకు నేను ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని అన్నారు. ఇకనుండి ప్రజలకు సేవ చేయడంలో నాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలును అందిం చడంతో పాటు మునుపటిలాగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, పలు కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేశామని, మిగిలిన కాలనీలలో కూడా పెండింగ్ పనులను త్వరలో ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు చేనేత సొసైటీ అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్ మల్లి శ్యామల, టిడిపి నాయకులు అల్లం కృష్ణయ్య, గోవిందు రాజేంద్ర, హరీష్, ధారా బాబు, శంకర్, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్, గిరిజన సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు జడ్పీ విద్యార్థులు ఎంపిక



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కర్నూలు, మచిలీపట్నం పట్టణాల్లో తాజాగా జరిగిన అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని అభినందించే కార్యక్రమం గురువారం పాఠశాలలో చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కే విజయలక్ష్మి, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుని ఆర్ వరలక్ష్మీ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కే కుమారి, అరుణ శ్రీ ఎం విరోనికలు, అండర్ 14 విభాగంలో జె లోవ కుమారిలు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. కాగా విద్యార్థులకు క్రీడల్లో తరిపేదినిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని వరలక్ష్మిని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం విజయలక్ష్మి, పాఠశాల కమిటీ అధ్యక్షులు పచ్చట్లో లోవరాజు, మానవ హక్కుల సంఘం అధ్యక్షులు అప్పలకొండ, ఉపాధ్యాయులు హనుమంతరావు తదితరులు అభినందించారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, దోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ : నారీ శక్తి నేతృత్వంలో చారిత్రక వాణిజ్య మైలురాయి

భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ : నారీ శక్తి నేతృత్వంలో చారిత్రక వాణిజ్య మైలురాయి

భారత్, న్యూజిలాండ్ మధ్య సోమవారం కుదుర్చుకోనున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ), అభివృద్ధి చెందిన ప్రపంచంతో భారత్ జరుపుతున్న చర్చల్లో ఒక నిర్ణయాత్మక మైలురాయిగా నిలవనుంది. అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను రైతులు, మహిళలు, యువత మరియు ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రత్యక్ష ప్రయోజనాలుగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో ఇదో కీలక అడుగు. యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి ప్రధాన అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో జరిగిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాల వరుసలోనే ఈ ఎఫ్‌టిఏ కుదురుతోంది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ స్థితిని బలోపేతం చేస్తాయి. అలాగే... ప్రపంచంలోని అత్యంత లాభదాయకమైన ఆర్థిక వ్యవస్థలలో భారతీయ ఎగుమతిదారులకు పోటీతత్వ ప్రయోజనాన్ని కల్పిస్తాయి.



**ఎగుమతులు, ఉపాధికి బలమైన ప్రోత్సాహం**

భారతీయ ఉత్పత్తులన్నింటిపై సుంకాలను తక్షణమే రద్దు చేస్తామని న్యూజిలాండ్ హామీ ఇవ్వడం.. ఈ ఉభయ పక్షాలకు ప్రయోజనకరమైన (విన్-విన్) ఒప్పందంలో అత్యంత కీలకాంశం. ప్రస్తుతం మన ప్రధాన ఎగుమతులపై అక్కడ 10% వరకు అమలవుతున్న పన్నుల అడ్డంకి తొలగిపోతుంది. వస్త్రాలు, తివాచీలు, నూలు, బట్టలు, పాదరక్షలు, బ్యాగులు, బెల్టులు, ఆటోమొబైల్ విడిభాగాలు, యంత్రాలు, పనిముట్లు, రత్నాలు, ఆభరణాలు, హస్తకళల వంటి శ్రమతో కూడిన రంగాలకు ఇది భారీ ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఉద్యోగాలను సృష్టించే ఈ పరిశ్రమలు భారతీయ ఎమ్ఎస్ఎమ్ఈ వ్యవస్థకు వెన్నెముక లాంటివి. ఇవి ధరల పరంగా పోటీతత్వాన్ని, మార్కెట్ ప్రవేశాన్ని పొందడం ద్వారా లబ్ధి పొందుతాయి. దీనివల్ల ఎగుమతులు పెరగడమే కాకుండా.. తయారీ క్లస్టర్లు, కళాకారుల సంఘాలు, చిన్న తరహా పరిశ్రమలలో భారీ స్థాయిలో ఉపాధి కల్పన జరుగుతుంది. ఈ ఒప్పందం 2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భారత వాణిజ్య విధానాన్ని నడిపిస్తున్న విస్తృత తాత్వికతను ప్రతిబింబిస్తుంది. ఇది సమగ్రత, సాధికారత, ఉమ్మడి శ్రేయస్సు అనే సూత్రాలపై ఆధారపడి ఉంది. వాణిజ్యం అనేది కేవలం వ్యాపారమే కాకుండా.. రైతులు, కార్మికులు, మహిళలు, యువత, అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే జాతీయ పరివర్తన సాధనంగా పరిగణించబడుతోంది.

**నారీ శక్తి**

ఇది భారత మొట్టమొదటి మహిళల నేతృత్వంలోని ఎఫ్‌టిఏ. దీనికి సంబంధించిన చర్చలు జరిపిన బృందంలో దాదాపు అందరూ మహిళలే ఉండటం విశేషం. వీరిలో చీఫ్ నెగోషియేటర్, డిప్యూటీ చీఫ్ నెగోషియేటర్, సెక్టోరల్ లీడ్స్, న్యూజిలాండ్‌లో భారత రాయబారి కూడా ఉన్నారు. మోదీ ప్రభుత్వంలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుంది. అన్ని రంగాలలో పాలన, నాయకత్వం, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి జరుగుతున్న విస్తృత ప్రయత్నాలకు అనుగుణంగా ఉంది. జాతీయ అభివృద్ధికి నారీ శక్తి చోదక శక్తి అనే భావనను ఇది మరింత బలోపేతం చేస్తుంది.

**రైతులకు ప్రథమ ప్రాధాన్యత**

వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేలా ఈ ఎఫ్‌టిఏను అత్యంత జాగ్రత్తగా రూపొందించారు. కివీ, యాపిల్, తేనె వంటి ఉత్పత్తుల కోసం 'వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికల'కు న్యూజిలాండ్ మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశోధన సహకారం, సాగుదారుల సామర్థ్య పెంపు, తోటల నిర్వహణ పద్ధతులు, పంట అనంతర జాగ్రత్తలు, ఆహార భద్రత వ్యవస్థలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. యాపిల్ సాగుదారులు, స్థిరమైన తేనెటీగల పెంపకానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉత్పత్తిని, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, తద్వారా వ్యవసాయ శ్రేయస్సు పెరుగుతుంది. అదే సమయంలో, భారతదేశం తన ప్రధాన వ్యవసాయ ప్రయోజనాలను పటిష్టంగా కాపాడుకుంది. పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్, వే, పెరుగు మరియు చీజ్), కూరగాయలైన ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం, చక్కెర, కొన్ని రకాల నూనెలు, కొవ్వు పదార్థాల వంటి సున్నితమైన ఉత్పత్తులను సుంకాల మినహాయింపు నుంచి మినహాయించింది. దీనివల్ల దేశీయ రైతులు విదేశీ దిగుమతుల పోటీ నుండి రక్షణ పొందుతారు. అన్ని వాణిజ్య చర్చల్లోనూ రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటమే భారత్ విధానంలో ప్రధానాంశంగా ఉంది.

**యువత, నిపుణులు**

భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త మార్గాలను సృష్టించేందుకు, విద్యార్థులు, నైపుణ్యం కలిగిన నిపుణుల కదలికలను మెరుగుపరచడం ఈ ఒప్పందంలోని ఒక ప్రధాన విషయం. ఏదైనా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో మొదటిసారిగా, భారతీయ విద్యార్థుల కదలికలు, చదువు తర్వాత పని చేసే అవకాశాల కోసం న్యూజిలాండ్ ఒక నిర్మాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. భారతీయ విద్యార్థుల సంఖ్యపై ఎటువంటి పరిమితులు లేవు. విద్యార్థులు చదువుకుంటూనే వారానికి కనీసం 20 గంటల పాటు పని చేయడానికి అనుమతి లభిస్తుంది. చదువు పూర్తయ్యాక వర్క్ రైట్స్ స్టెమ్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరల్ స్కాలర్లకు నాలుగేళ్ల వరకు పొడిగించబడ్డాయి. ఈ ఒప్పందం ద్వారా ఏ సమయంలోనైనా 5,000 మంది భారతీయ నిపుణుల వరకు 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా' మార్గాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఐటీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, విద్య, నిర్మాణం వంటి రంగాలతో పాటు యోగా, ఆయుర్వేదం, భారతీయ వంటకాలు, సంగీత విద్య వంటి ఎంపిక చేసిన సంప్రదాయ రంగాలలో నిపుణులు మూడేళ్ల వరకు అక్కడ ఉండవచ్చు. అదనంగా, 'వర్కింగ్ హాలిడే వీసా' పథకం ద్వారా ఏటా ఒక వెయ్యి మంది భారతీయ యువకులు న్యూజిలాండ్‌లో 12 నెలల వరకు నివసించేందుకు, పని చేయడానికి అనుమతించబడతారు. ఇది సాంస్కృతిక మార్పిడిని, అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది.

**పెట్టుబడి మరియు ఆవిష్కరణలు**

భారతదేశంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేసేందుకు న్యూజిలాండ్ కట్టుబడి ఉంది. ఇది తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, ఆవిష్కరణా వ్యవస్థలు, ఉపాధి కల్పనకు మద్దతునిస్తుందని భావిస్తున్నారు. జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఈ ఒప్పందంలో ఒక 'రీబ్యాలెన్సింగ్ క్లాజ్' చేర్చబడింది. దీని ద్వారా పెట్టుబడి హామీలు నెరవేరని పక్షంలో భారతదేశం దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ఒప్పందం పరిశోధన, సాంకేతిక బదిలీ, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ఆధారిత రంగాలలో సహకారాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. దీనివల్ల వాణిజ్యంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామ్యాలు కూడా బలపడతాయి.

**వాణిజ్య వ్యూహం**

భారతదేశం-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ, దేశీయ సున్నితమైన అంశాలను గౌరవిస్తూనే, మన దేశంలోని శ్రమతో కూడిన రంగాలకు అర్థవంతమైన మార్కెట్ ప్రవేశాన్ని కల్పించే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యం వహించాలనే స్పష్టమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన వాణిజ్య వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది. నేడు భారతదేశం బలం, విశ్వసనీయత ఉన్న స్థానం నుంచి చర్చలు జరుపుతోంది. తగిన రక్షణలు లేకుండా సున్నితమైన రంగాలను ఇబ్బందుల్లోకి నెట్టిన గత దశాబ్దాల వాణిజ్య ఒప్పందాలలా కాకుండా, వ్యవసాయం, డైరీ, ఇతర సున్నితమైన రంగాలు పూర్తి రక్షణలో ఉండేలా ప్రస్తుత చర్చలు జరుగుతున్నాయి. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకుంటున్న తరుణంలో, ఈ వాణిజ్య ఒప్పందాలు వాణిజ్య విధానాన్ని జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో ఎలా అనుసంధానించవచ్చో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తాయి. ఇది వికసిత భారత్ 2047 పథంలో సమ్మిళిత వృద్ధిని, దీర్ఘకాలిక ఆర్థిక స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది.

**(రచయిత: పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి)**

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI No: APTEL/2015/66622, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan